# వాగ్దాన నిబంధన

## Covenant of Promise

## ఉపోద్ఘాతము

దేవుడు తన నిత్యరాజ్యము కొరకు పిల్లలను అభివృద్ధి చేయుటకు, తన ఉద్దేశము నెరవేర్చుకొనుటకు, మరొక గొప్ప కదలిక చేసినట్లు ఈ పాఠములో మనము చూడవచ్చును. దేవుడు ఈ కదలిక ఎందుకు చేసినాడంటె, నోవహు దినములలో జరిగిన పరిస్థితులలోవలె ఒక సంకటస్థితి ఎదురైనది. ఆయన నిబంధనలు అంగీకరించు టకు అవసరమైన నాణ్యమైన విశ్వాసము కలిగిన కొద్దిమంది మాత్రమే భూమిమీద ఉన్నప్పుడు ఈ సంకటస్థితి వర్థిల్లినది. గడచిన నాలుగు వేల సంవత్సరముల నుండి అబ్రాహాము మరియు అతని సంతానముతో దేవుడు చేసిన నిబంధన సజీవముగా ఎలా నిలిచి ఉందో అర్థము చేసికొనుట ఈ పాఠము యొక్క గురి. దేవుని ప్రజలు అబ్రాహాము యొక్క ఆత్మీయ వారసులు. అబ్రాహాము సంతానము ద్వారా అన్ని జాతు లను దీవించుట కొరకైన దేవుని వాగ్దానము, "క్రీస్తునందున్న" దీవెనల యొక్క స్వాస్థ్యమును పొందుటకు అన్ని జాతుల ప్రజలలో నుండి క్రైస్తవులను అనుమతిస్తుంది (హెబ్రీ. 6:13-20). క్రీస్తునందలి దీవెన మన విశ్వాసముతో కలిసినప్పుడు, దేవుని నిత్యరాజ్యములో మన నిత్యస్వాస్థ్యమైన నిత్యజీవము మన నమ్మికయై ఉంటుంది (మత్తయి 19:29; 25:34; ఎఫెసీ. 1:13, 14; 1 పేతురు 2:3-5).

## పాఠము

ఇది చరిత్ర పాఠము కానప్పటికి, దేవుని ప్రతి ప్రధాన కదలికకు కారణమును సరిగా అర్థము చేసికొనుటకు, చరిత్రలో ఒక సమయము మరియు ఒక స్థలము దగ్గర మనము ప్రారంభించుదము. అబ్రాము శారాయితో దేవుని సంబంధమును గూర్చిన దేవుని కథ, అబ్రాహాము సంతానమైన మరియ అను కన్యకకు యేసుక్రీస్తు పుట్టుటకు రెండువేల సంవత్సరముల క్రితము ప్రారంభమయినది. (లూకా 1:30-33). వారు అబ్రాము తండ్రియైన తెరహు (విగ్రహారాధికుడు)తో కలిసి కల్దీయుల దేశములో ఊరు అను పట్టణములో నివసించినారు. అది ప్రస్తుత అరేబియా దేశము (ఆది. 11:27-31; యెహోషువ 24:2). అబ్రాము తాను పుట్టిన "జీవిత పెట్టె"నుండి స్వతంత్రు డవుటకు సమర్థుడు. ఇతర దేవతలయందు కాక తనను తెలిసికొని తన యందే విశ్వాసము కలిగియుండుటకు, అబ్రాము, శారాయి లోతుకు దేవుడెలా సహాయము చేసినాడో మనకు చెప్పబడలేదు. వారి జీవిత కాలములో నోవహు దినములలో ప్రభలిన పరిస్థితిలాంటిదే ఇప్పుడు ఏర్పడినట్లు మనమర్థము చేసికొంటాము. నోవహు, అతని కుమారులు, వారి కుటుంబాలకు దేవుడిచ్చిన నిబంధనలయందు ప్రజలు విశ్వాస మును కోల్పోయినారు.

నోవహు భూమిమీద జీవించిన కాలము తరువాత అబ్రాహాము ఊరు నుండి పిలువబడిక ముందు, భూమిని నింపించిన ప్రజల ప్రవర్తనను గూర్చి మనము ఒకే చారిత్రక ఆధారము కలిగిఉన్నాము. వీరు, మానవ జ్ఞానానుసారము, "షీనారు మైదాన ములో" ఒక ఆకాశ హర్మ్యమును నిర్మించుట ద్వారా తమకు పేరు తెచ్చుకొనవలెనని ప్రయత్నించినారు (ఆది. 11:1-9). భూమిమీద ఎత్తైన గోపురము, ఇప్పుడు ఈ భౌగోళిక ప్రాంతములో నిలిచియుండి ఆసక్తిని కలిగించుటం గమనించవచ్చును. ఇది 830 మీటర్ల ఎత్తైన కట్టడము, దుబాయ్‌లోని రెండవ ఎత్తైన కట్టడము కంటె 320 మీటర్లు ఎక్కువ ఎత్తున్నది. షీనారు ప్రజలు సొంత జ్ఞానము ద్వారా వారి సహజ అవసరతల కొరకు తృప్తిని వెదకుటకు ఎన్నుకొన్నారు. వివిధ గుంపుల కుటుంబములకు క్రొత్త భాషలిచ్చుట ద్వారా, ఆకాశమునంటు గోపురము కట్టవలెనన్న వారి లక్ష్యములో, దేవుడు జోక్యం చేసికొనినాడు. దేవుడిచ్చిన వారి భద్రత అవసరతల కొరకు వారు తృప్తిని వెదకుటను గూర్చి, ఈ చిన్న వృత్తాంతము వారి మానసిక ఉద్దేశములను తెలుపుతుంది.

మన సహజ అవసరతలైన భద్రత, సాంఘీకరణ, వ్యతిరేక లింగము వారితో లైంగిక సంబంధము, ఘనత, మహిమనిచ్చు సాధన కొరకు తృప్తినిస్తాయని మనము నమ్మిన గురులను వెదకుటలో ప్రజలందరు అధిక సమయమును, శక్తిని హెచ్చిస్తు న్నారు. మహిమ అను మాట గ్రీకు "డాక్సా" నుండి తర్జుమా చేయబడినది. దాని అసలు అర్థము "మంచిగా కనిపించుట" ఇతరుల నుండి మనకు మెప్పు వస్తుందని మనమనుకొనిన విధానములో, మనకున్న దానితో మనలను మనము చూపించుకొను టకు ప్రయత్నిస్తాము. ఈ విధముగా మహిమ కొరకైన మన అవసరతను మనము తృప్తిపరచుకొంటాము. ప్రపంచమంతట ప్రజలు పుట్టిన దగ్గర నుండి, వారి శరీరములలో జీవిస్తూఉండగా, వారి భౌతిక అవసరతలతో పాటు మెప్పు, మహిమ, ఘనతను వెదుకు చున్నారు. ఈ అవసరతలకు తృప్తిని ఇస్తున్న దేవుని నిబంధనలు వారికి తెలియనప్పుడు, వాటియందు విశ్వాసము లేనప్పుడు, తృప్తినిస్తాయని వారు నమ్మిన లక్ష్యములను ఎన్నుకొనుటను గూర్చి వారు వారి సొంతజ్ఞానమును ఉపయోగిస్తారు. దేవుని నిబంధనల యందు విశ్వాసములేని ప్రజల తరాలలో, నోవహు, అబ్రాహాము, మోషేలను గూర్చిన దేవుని కథలో ఫలితమును మనము చూశాము. ఈ ప్రతి సంకటస్థితిలో, విశ్వాసము కలిగిన కొద్దిమందిని రక్షించుటకు దేవుడు కదిలియున్నాడు. ఆయన మరియు వారి కొరకు, సృష్టిలోని దేవుని ఉద్దేశము, వారిలో మరియు రాబోవు తరములలో సాధించ బడునట్లు ఆయన దీనిని చేసియున్నాడు. అది తండ్రి/కుమారుల సంబంధము. సంబంధము ఇరు పక్షాల వారికి మహిమ కలిగించునదై ఉండాలి.

"అద్వితీయ దేవునివలన వచ్చు మెప్పును కోరక యొకనివలన ఒకడు మెప్పు పొందుచున్న మీరు ఏలాగునమ్మగలరు?" యోహాను 5:44 అని యేసు ప్రశ్నించినారు. ఇతరుల మెప్పును

పొందగోరుచున్నవారిని యేసు తూలనాడలేదు. దేవుడు, తన రాజ్యములో, తన కుమారులుగా మీకు నిత్య మహిమ, ఘనతను ఇవ్వజూపు తున్నప్పుడు, మహిమనిచ్చు ఆయన మెప్పను మీరు పొంద ప్రయత్నించనప్పుడు, ఆయనను నమ్ముచున్నామని మీరెలాచెబుతారు? అనేది ఆయన ప్రశ్న. మరోవిధముగా, ఇప్పుడు కూడ మన మహిమ కొరకు మనలో సృష్టించిన అవసరతల యొక్క తృప్తి కొరకు, దేవుడు క్రైస్తవులకు కుమారులు, కుమార్తెలు అను మహిమయుక్తమైన పాత్రలను ఇస్తున్నాడు (2 కొరింథీ. 6:18). అయితే ఇంకా ప్రజలు, మహిమ కొరకైన అవసరత యొక్క పూర్తి సంతృప్తిని, ఉద్దేశపూర్వకంగా ఇతర ప్రజల నుండే వెదకు చున్నారు. ఇందుకే యేసు ప్రభువు "మీరెలా నమ్ముతారు?" అని అడిగినాడు.

హెబ్రీ పత్రిక పదకొండవ అధ్యాయములోని విశ్వాసుల జాబితాను బట్టి, మనలను ఆయన సృజించిన విధానములో మన సంతృప్తికొరకు దేవుడెప్పుడూ నిబంధన లిస్తున్నాడని మనము తలంచవచ్చును. ఆదాము కుమారుడైన హేబెలు నుండి క్రీ.శ. మొదటి శతాబ్దము వరకు జీవించిన విశ్వాస ప్రజల జాబితా ఇక్కడ ఉన్నది. వారి విశ్వాసము దేవుని నిబంధనలయందున్నది. వారిని ఆయన ఎలా, ఎందుకు సృజించి నాడో వారు నమ్మినారు; కాబట్టి, ఆయన వారిలో సృష్టించిన అవసరతల తృప్తికొరకు వారికి నిబంధనలను ఇస్తున్నాడు (మత్తయి 6:25-34). మంచి చెడుల తెలివితో భౌతిక శరీరములో నివసించుటలోని కష్టమును వారు అర్థము చేసికొనియున్నారు. వారు మరణించవలసియున్నదని వారికి తెలుసు (ఆది. 2:17; 1 కొరింథీ. 15:22). తత్ఫలితముగా, వారి పునరుత్థానము నూతన ఆత్మీయ శరీరము మరియు "నీతి నివసించు" నూతన ఆకాశము మరియు భూమి కొరకైన నిరీక్షణయందు వారు విశ్వాస ముంచవలెనని వారికి తెలుసు. అపొ. కార్య. 4:2; 1 కొరింథీ. 15:42-44; 2 పేతురు 3:11-13 చూడండి. దేవునితో సాంఘిక అంగీకారపు సహజ అవసరత, వారిలో వారికి సమాధానము కలిగియున్నారు మరియు యేసుక్రీస్తు పరలోకమునుండి ప్రత్యక్షమై నప్పుడు ఘనత, మహిమ తృప్తికొరకు వారు నిరీక్షణ కలిగిఉన్నారు. యోహాను 14:1-4; రోమా 2:6-11; 1 పేతురు 1:7; 1 యోహాను 3:1-3 చూడండి. దేవుడు ప్రజలను నీతిమంతులుగా అంగీకరించుటకు, దేవుని నిబంధనల యందు మానవుల విశ్వాసము ఒక సాధనము. వారి నీతి నిజంగా చింపిరి గుడ్డలవలె నున్న ప్రజలతో, పరిశుద్ధుడు, నీతిమంతుడు అయిన దేవుడు సహవసించు విధానమిది (యెషయా 64:6; రోమా 3:21-26).

నోవహు కాలములో ఎనిమిది మందిని తప్ప అందరిని దేవుడు నీళ్ళలో ముంచి వేసినప్పుడు కలిగిన విపత్తువంటిదే అబ్రాహాము కాలములోని విపత్తు. ఈ భయంకర సంఘటన తరువాత, విశ్వాసులైన ప్రజలను రక్షించుటకు, జలప్రళయము ద్వారా మరల జీవులన్నిటిని నాశనము చేయనని, దేవుడు మనుష్యులందరి కొరకు నిబంధన చేసినాడు (ఆది. 9:8-17). దేవుడు తన నిబంధనను కొనసాగించుటకు గుర్తుగా ధనస్సును ఇచ్చినాడు. పాప మరణముల నుండి తన ప్రజలను విడిపించుటకు, సిలువపై తన కుమారుని మరణమును అది కోరినప్పటికి, దేవుడు తన నిబంధనను కొనిసాగించు నమ్మకస్తుడు (మత్తయి 26:42; రోమా 3:3, 21-26). ఇష్టపూర్వకముగా ఆయన రాజ్యమును తిరస్కరించు ప్రజల నుండి దేవుడు తన ప్రజలను కాపాడు నమ్మకస్తుడు, నీతిమంతుడు (హెబ్రీ. 12:28, 29). నోవహు అతని కుటుంబమును రక్షించుటకు దేవుడు నిర్ణయం తీసికొనినట్లే అబ్రాము విశ్వాసముపై ఆధారపడి నిర్ణయం తీసికొనినాడు. ఆయన అబ్రాము, శారాయి, లోతులను తమ కుటుంబమునుండి స్నేహితులనుండి వేరుచేసినాడు. అంతేగాక, అబ్రాహాముతో దేవుడు చేసిన నిబంధన, "ఇశ్రాయేలులో" పౌర సత్వముగల వారిని మిగతా ప్రపంచ ప్రజల నుండి వేరుచేసినది. అపొస్తలుడైన పౌలు దేవుని కదలికను (నిర్ణయమును) సంఘమునకు వివరించినాడు:

> *కాబట్టి మునుపు శరీరవిషయములో అన్యజనులైయుండి, శరీరమందు చేతితో చేయ బడిన సున్నతిగలవారు అనబడిన వారిచేత సున్నతి లేనివారనబడిన మీరు ఆ కాల మందు ఇశ్రాయేలుతో సహపౌరులు కాక, పరదేశులును, వాగ్దాన నిబంధనలు లేని పరజనులును, నిరీక్షణలేనివారును, లోకమందు దేవుడు లేనివారునైయుండి, క్రీస్తుకు దూరస్థులైయుంటిరని మీరు జ్ఞాపకము చేసికొనుడి.*
>
> *ఎఫెసీ. 2:11, 12*

ఇశ్రాయేలీయుల దృష్టికోణము నుండి లోకమును చూచినట్లయితే, ఇతర ప్రజ లందరు వేరు వేరు జాతుల సమూహములు. దీనికి గ్రీకు మాట "అన్యులు." ఈ విభజనను భౌతిక దృష్టికోణమునుండి చూచినట్లయితే, ఇది ఆది. 12:1-3లోని వృత్తాంత సమయము నుండి ప్రారంభమయి అపొ. కార్య. 10:48లో కొర్నేలీ ఇంటి వారిని దేవుడు పిలిచే అంతవరకు కొనసాగినది. అబ్రాహాము, ఇస్సాకు, యాకోబునకు దేవుడిచ్చిన నిబంధన యొక్క అభివృద్ధిని వివరిస్తున్న చారిత్రక విషయాలు క్రిందివ్వ బడినవి. దయచేసి లేఖనములు చదవండి. దేవుని మాటకు అబ్రాహాము విశ్వాస స్పందనపై ఆధారపడి నిబంధన యొక్క సారాంశము కొంతకాలము విస్తరించబడి, హెచ్చింపబడినది.

ఆది. 12:1-3 — అబ్రాహాము, శారా కుమారుడైన ఇస్సాకు ద్వారా ఒక దేశమును అభివృద్ధి పరచవలెననునది ఈ నిబంధన. ఈ క్రొత్త జాతి లేక దేశము, ఇస్సాకు రెండవ కుమారుడైన యాకోబు పండ్రెండు మంది కుమారుల సంతతి ద్వారా పూర్తిగా నిర్వహింపబడవలెను. అతని విశ్వాసము మరియు దేవుని కాపుదలనుబట్టి అబ్రాహాము భౌతి కముగా ఆత్మీయముగా దీవింపబడిన వ్యక్తి. "ఆయన వాగ్దానము చేసిన దానిని నెరవేర్చుటకు సమర్థుడు" రోమా 4:21. దేవునితో అబ్రాహామునకున్న సంబంధమును గుర్తెరిగిన ప్రజలు ధన్యులు, లేనిచో శపింపబడినవారు (ఆది. 15:1).

ఆది. 13:14-17 నిబంధనలో, విస్తారమైన సంతతి, స్థాయి మరియు భూభాగము చేర్చబడియున్నవి.

ఆది. 15:4, 5 తన భార్య ద్వారా అబ్రాహామునకు పిల్లలు కలుగుటకు వృద్ధులై నప్పటికి, శారా ద్వారా వారసుడు వాగ్దానము చేయబడినాడు. వారి సంతానము ద్వారా లెక్కింపలేనంతమంది జనులు ఉద్భవింపవలెను.

ఆది. 15:13, 14 ఇశ్రాయేలీయులు 400 సం॥లు ఐగుప్తులో నిరాధరణకు గురిఅవు తారని అబ్రాహామునకు తెలియజేయబడినది, అయినప్పటికి, అమ్మోరీయుల పాపము పరిపక్వమయిన తరువాత, ఇశ్రాయేలీయుల నాలు గవ తరమువారు తిరిగి వస్తారు. ఐగుప్తీయులు శిక్షింపబడుదురు.

ఆది 17:1-3 ఈ సమయములో, స్థలములో అబ్రాము విశ్వాసముపై ఆధారపడి, పైన చెప్పినవన్నీ "సర్వశక్తుడైన దేవుని" ద్వారా నిర్ధారించబడినవి. అబ్రాహాము దేవుని యెదుట నిందారహితుడుగా నడచుటపై ఈ నిర్ధారణ చేయబడినది. అతని విశ్వాసమును బట్టి దేవుడతనిని నీతిమంతుడుగా లెక్కించినాడు. (ఆది. 15:6).

ఆది. 17:4-8 అతనిని "అనేక జనములకు తండ్రిని" చేయుటకు నిబంధన విస్తరిం చబడుటను బట్టి అబ్రాము పేరు అబ్రాహాముగా మార్చబడి నది. అబ్రాహాము సంతతి కొరకు చేయబడిన నిబంధనలో, కనాను ప్రాంతమంత "నిత్యస్వాస్థ్యము"గా చేర్చబడినది.

ఆది. 17:9-14 భౌతిక సున్నతి అనునది ప్రత్యేక నిబంధన. ఇశ్రాయేలీయులలోని మగవారందరు మరియు వారి దాసులలో మగవారందరు దానిలో చేర్చబడినారు. సున్నతి, దేవునికి, అబ్రాహామునకు మధ్య నిబంధ నకు గుర్తుగా ఉన్నది. విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడు బోధయందలి వారి విశ్వాసమును ఆధారము చేసికొని, దేవుని దృష్టిలో నీతిమంతులుగా తీర్చబడిన ప్రజలను గుర్తించుటకు, సున్నతి ప్రత్యేక గుర్తుగా ఉన్నది. ఒక వ్యక్తిని నీతిమంతుడుగా లెక్కించుటకు సున్నతి ఏ విధముగాను అక్కరకు రాదు, అయితే అది ముద్రగా ఉన్నది. ఈ ముద్ర, దేవుని నిబంధన నందలి ఒకని విశ్వాసమునుబట్టి, అతడు అంతకముందే నీతిమంతుడుగా లెక్కింపబడినాడను గుర్తింపునిస్తుంది. రోమా 4:6-11 చూడండి.

ఆది. 17:15-17 శారాయి పేరు శారాగా మార్చబడినది. జనములకు తల్లిగా ఇది ఆమెకు గుర్తింపునిచ్చినది. ఆమె అబ్రాహాముద్వారా ఒక కుమారునికి తల్లి అయినది. ఇద్దరూ కలిసి పిల్లలను కను సామర్థ్యములేని ఈ జంట-దేవుడు వారు పిల్లలు కనునట్లు చేయగల సమర్థుడని ఆయనపై విశ్వాసముంచిరి (రోమా 4:18-25). క్రైస్తవులు దేవుని నిబంధనలయందు విశ్వాసముంచుట మాత్రమేకాక, ఆయన వాగ్దా నము చేసినది నెరవేర్చగల సమర్థుడని మనము విశ్వసించవలెను.

ఆది. 17:17-19 అబ్రాహాముతో దేవుడు చేసిన నిబంధనలు, శారా కుమారుడయిన ఇస్సాకు సంతతికి "నిత్య నిబంధన"గా స్థాపించబడినవి (ఆది. 26:2-6, 24). అబ్రాహాము ఇతర సంతతికి అదే నిబంధన యివ్వ బడలేదు. హాగరుద్వారా అబ్రాహాము కుమారడయిన ఇష్మాయేలు, పండ్రెండు మంది రాజులు అతని గర్భమునుండి వచ్చి అతడు ఒక గొప్ప జనము అవుతాడని దీవింపబడినాడు కాని అతనితో నిత్య నిబంధన చేయబడలేదు (ఆది. 16:7-15; 17:20, 23).

ఆది. 22:1-14 దహనబలిగా తన కుమారుడయిన ఇస్సాకును బలి యిచ్చునట్లు దేవుడు అబ్రాహామును ఆజ్ఞాపించుట ద్వారా  అతని విశ్వాసమును పరీక్షించినాడు. తన కుమారుని వధించుటకు ఖడ్గము ఎత్తునంత వరకు అతడు తన విశ్వాసములో నిలిచిన తరువాత, మరొకసారి దేవుని నిబంధన నందలి వాగ్దానములను తిరిగి స్థాపించుటకు, పర లోకమునుండి ప్రభువు దూత అబ్రాహాముతో ప్రత్యేక్షముగా మాట లాడెను (ఆది. 22:15-18). "విశ్వాసము అతని క్రియలతో కూడి కార్యసిద్ధి కలుగజేసెననియు, క్రియలమూలముగా అతని విశ్వాసము పరిపూర్ణమయిన దనియు గ్రహించుచున్నావు గదా? కాబట్టి-అబ్రా హాము దేవుని నమ్మెను అది అతనికి నీతిగా ఎంచబడెను అను లేఖనము నెరవేర్చబడెను. మరియు దేవుని స్నేహితు డని అతనికి పేరు కలిగెను. మనుష్యుడు విశ్వాసమూలమున కాక క్రియల మూల మునను నీతిమంతుడని ఎంచబడునని, మీరు దీనివలన గ్రహించి తిరి" (యాకోబు 2:22-24) అని యాకోబు వివరించినాడు. పరీక్షిం చుట ద్వారా క్రైస్తవుల విశ్వాసము పరిపూర్ణమయినప్పుడు, పరీక్షింప బడిన అతని/ఆమె విశ్వాససారము వారి గుర్తింపులో మరియు వారి "జీవిత పెట్టె"లో భాగమవు తుంది.

ఆది. 28:10-15 దేవుడు అబ్రాహాముతో చేసిన నిబంధన, ఇస్సాకుతో మరియు రిబ్కా మరియు అతని రెండవ కుమారుడయిన యాకోబుతో కూడ తిరిగి స్థాపించబడినది.

ఆది. 32:22-30 యాకోబు తన విస్తారమైన కుటుంబంతో పద్దనారమును విడిచి పెట్టినాడు. అతడు బేతేలు మార్గమున ప్రయాణిస్తు ఉండగా, అతని పేరును ఇశ్రాయేలుగా మార్చిన "ఒక మనుష్యుని" ఎదుర్కొనినాడు. "అప్పుడాయన-నీవు దేవునితోను మనుష్యులతోను పోరాడి గెలిచితివి గనుక ఇక మీదట నీ పేరు ఇశ్రాయేలేగాని యాకోబు అనబడదని చెప్పెను" ఆది. 32:28.

దేవుడు, ఐగుప్తునుండి భౌతిక ఇశ్రాయేలును తీసికొనివచ్చుటకు మోషేను పంపినపుడు, అబ్రాహాము సంతానములో విశ్వాసులైన అనేకమంది అంతరించి పోయారు. ఆయన యాకోబు పేరును ఇశ్రాయేలుగా మార్చిన కాలమునుండి ఆయన నిబంధనలయందు విశ్వాసముంచిన వారిని క్రీస్తునొద్దకు తెచ్చుటకు, భౌతిక ఇశ్రా యేలును బాలశిక్షకుని క్రింద ఉంచుట అగత్యమని నిర్ణయించుకొను వరకు, దేవుడు అబ్రాహాము సంతానముతో పనిచేయుచుండు విస్తృత దృశ్యమును క్రింది లేఖనములు యిస్తున్నాయి (గలతీ. 4:1-5).

ఆది. 45:4-7 దేవుడు యోసేపును బానిసగా ఐగుప్తునకు పంపినాడు. "మిమ్మును ఆశ్చర్యముగా రక్షించి దేశములో మిమ్మును శేషముగా నిలుపుటకును ప్రాణముతో కాపాడుటకును దేవుడు మీకు ముందుగా నన్ను పంపించెను."

ఆది. 46:2-4 "అప్పుడు రాత్రి దర్శనములయందు దేవుడు-యాకోబు యాకోబు అని ఇశ్రాయేలును పిలిచెను. అందు కతడు-చిత్తము ప్రభువా అనెను. ఆయన-నేనే దేవుడను, నీ తండ్రి దేవుడను ఐగుప్తునకు వెళ్ళుటకు భయప డకుము, అక్కడ నిన్ను గొప్ప జనముగా చేసెదను. నేను ఐగుప్తునకు నీతోకూడ వచ్చెదను, అంతేకాదు నేను నిశ్చయముగా నిన్ను తిరిగి తీసికొని వచ్చెదను, యోసేపు నీ కన్నుల మీద తన చెయ్యినుంచును."

నిర్గమ.4:22, 23 అబ్రాహాముతో దేవుడు నిబంధన చేసిన 430 సం॥ల తరువాత, ఐగుప్తునుండి భౌతిక ఇశ్రాయేలును తీసికొని వచ్చుటకు దేవుడు మోషేను పంపెను (నిర్గమ. 3:7-10; 6:2-8; గలతీ. 3:17). ఫరోకు దేవుని మాట: "ఇశ్రాయేలు నా కుమారుడు, నా జ్యేష్టపుత్రుడు; నన్ను సేవించునట్లు నా కుమారుని పోనిమ్మని నీకు ఆజ్ఞాపించు చున్నాను."

నిర్గమ. 19:5, 6 ఫరో సేనను సముద్రంలో నాశనము చేయుట ద్వారా దేవుడు వారిని విడిపించిన తరువాత ఇశ్రాయేలీయులు సీనాయి అరణ్యంలో విడిది చేసినారు (నిర్గమ. 14:21, 22, 26). దేవుడు మోషేను కొండమీదకి తన సన్నిధికి పిలిచి, ఇశ్రాయేలీయుల కొరకు ఈ నిబంధనను చెప్పి వ్రాయించినాడు. "కాగా మీరు నా మాట శ్రద్ధగావిని నా నిబంధనను సరించి నడచిన యెడల మీరు సమస్త దేశ జనులలో నాకు స్వకీయ సంపాద్యమగుదురు. సమస్త భూమి నాదే గదా. మీరు నాకు యాజక రూపమైన రాజ్యముగాను పరిశుద్ధమైనజనముగాను ఉందురని చెప్పుము."

నిర్గమ. 32:1-4 సీనాయి పర్వతము నుండి మోషే దిగకముందే ఇశ్రాయేలీయులు ఆయన నిబంధనను మీరినారు. వారు యింతక ముందే మోషేకు, దేవునికి విరుద్ధముగా సణగటం ప్రారంభించినారు మరియు 40 సం॥లు అలా సణగటం కొనసాగించినారు (నిర్గమ. 14:10-12; 16:2,3).

ఇశ్రాయేలీయుల తిరుగుబాటు మరొక విపత్తునకు దారితీసినది; తత్ఫలితముగా, దేవుడు తన నిత్యరాజములో దేవుని పిల్లలను అభివృద్ధి పరచుట కొరకు గొప్ప ఉద్య మమును చేపట్టినాడు (హెబ్రీ 2:10). ఆయన యాజకత్వ క్రమమును, నిబంధనను, ధర్మశాస్త్ర విధానమును మార్చినాడు (హెబ్రీ. 7:12). ఇశ్రాయేలీయులను వారి పాపము లను ఒప్పుకొనజేయు ముఖ్యోద్దేశము కొరకు జీవనియమము నుండి మోషే ధర్మ శాస్త్రమునకు దేవుడు వారిని మార్చినాడు (రోమా 3:19, 20). ఇది దేవుడు తన ప్రజలతో సహవసించు పద్ధతిని కూడా మార్చినది, అయితే అది అబ్రాహాము, ఇస్సాకు, యాకోబుతో దేవుడు చేసిన నిబంధనను మార్చలేదు.

> *అబ్రాహామునకును అతని సంతానమునకును వాగ్దానములు చేయబడెను; ఆయన అనేకులను గూర్చి అన్నట్టు-సంతానములకును అని చెప్పక ఒకని గూర్చి అన్నట్టే నీ సంతానమునకును అనెను; ఆ సంతానము క్రీస్తు. నేను చెప్పునదేమనగా నాలుగు వందల ముప్పది సంవత్సరములయిన తరువాత వచ్చిన ధర్మశాస్త్రము, వాగ్దానమును నిరర్ధకము చేయునంతంగా పూర్వమందు దేవునిచేత స్థిరపరచబడిన నిబంధనను కొట్టివేయదు. ఆ స్వాస్థ్యము ధర్మశాస్త్రమూలముగా కలిగిన యెడల ఇక వాగ్దాన మూలముగా కలిగినది కాదు. అయితే దేవుడు అబ్రాహామునకు వాగ్దానము వలననే దానిని అనుగ్రహించెను. అలాగైతే ధర్మశాస్త్రమెందుకు? ఎవనికి ఆ వాగ్దానము చేయ బడెనో ఆ సంతానము వచ్చువరకు అది అతిక్రమములను బట్టి దాని తరువాత ఇయ్య బడెను; అది మధ్యవర్తి చేత దేవదూతల ద్వారా నియమింపబడెను.* *గలతీ. 3:16-19*

మోషే నుండి క్రీస్తువరకు ఉన్న దేవుని "వాగ్దాన పిల్లలు" అబ్రాహాముతో దేవుడు చేసిన నిబంధనయందలి విశ్వాసము ద్వారా జీవించినారు. ఇశ్రాయేలీయుల విశ్వాసమును కోరుకొనిన లేవీయ యాజకత్వము యొక్క కాలములో క్రొత్త నిబంధనలు యివ్వబడినవి (ద్వితి. 28:1, 2; 29:1). హాస్టల్ పిల్లకు వార్డెన్ ఎలా సేవచేస్తాడో ఈ యాజకత్వము, నిబంధనలు, చట్టాలు భౌతిక ఇశ్రాయేలునకు అలా సేవచేసినవి (రోమా 10:5; హెబ్రీ 7:11). ఈ యాజకత్వమును దేవుడు మోషే కాలమునుండి యేసు పరమునకు కొనిపోబడిన తరువాత మొదటి పెంతెకొస్తు వరకు ఉపయోగించి నాడు. అబ్రాహాము "వాగ్దాన పిల్లలకు," దేవుడు వాగ్దానము చేసిన స్వాస్థ్యము అప్పుడు ఇప్పుడు కూడ "క్రీస్తునందు పరలోక విషయములలో ఆత్మ సంబంధనమైన ప్రతి ఆశీర్వాదమైయున్నది" ఎఫెసీ. 1:3. "ఈ విధముగా దేవుడు తన సంకల్పము నిశ్చలమైన దని ఆ వాగ్దానమునకు వారసులైన వారికి మరి నిశ్చయముగా కనపరచవలెనని ఉద్దే శించనవాడై,

...ప్రమాణము చేసి వాగ్దానమును దృఢపరచెను.'' హెబ్రీ 6:17, 18. అబ్రాహాముతో దేవుడు చేసిన నిబంధన నుండి క్రైస్తవులమైన మనము పొందు స్వాస్థ్యము దేవుని పిల్లలుగా గుర్తించబడుటకు సర్వహక్కులు యిస్తుంది. దయచేసి గలతీ. 4:1-7 చదవండి. ''వాగ్దాన పిల్లలు'' అనగా నేడు దేవుని సంఘము. అలానే అబ్రాహాము నుండి క్రీస్తువరకు ఉన్న ఆత్మసంబంధమైన ''దేవుని ఇశ్రాయేలు'' ఉన్నది (గలతీ. 6:16). లేవీయ యాజకత్వకాలములో కూడ; ఆత్మసంబంధమైన ఇశ్రాయేలు, దేవుడు తన పిల్లలుగా ఉండుటకు ఎన్నుకొనిన శేషము (రోమా 9:11, 27). దేవుని సంఘము, నేడు దేవుని చేత ఎన్నుకొనబడిన ఆత్మసంబంధమైన శేషము (రోమా 11:5; 1 పేతురు 1:1).

లేవీయ యాజకత్వము మరియు మోషే ధర్మశాస్త్రము యొక్క విలువ, ఏడవ పాఠములో అతి వివరముగా పరిశీలించ బడుతుంది. అయినప్పటికి ఇశ్రాయేలీయుల విపత్తు యొక్క తీవ్రతను అర్థము చేసికొనుటకు, ఇశ్రాయేలీయులు ఆత్మీయముగా ఎంత పతనమయ్యారో దయచేసి గమనించండి: కనానుకు వారి ప్రయాణములో ఒక సందర్భములో దేవుడు మోషేతో, ''-నేను ఈ ప్రజలను చూచితిని; ఇదిగో వారు లోబడనొల్లని ప్రజలు. నాకు అడ్డము రాకుము, నేను వారిని నశింపజేసి వారి నామమును ఆకాశము క్రింద నుండకుండ తుడుపుపెట్టి, నిన్ను వారికంటే బలముగల బహు జనముగా చేసెదను'' ద్వితి. 9:13, 14 అని చెప్పెను. అయితే, ఐగుప్తులో నాలుగు శతాబ్దముల జీవిత కాలములో, దేవుడు వారి పితరులతో చేసిన నిబంధనలయందు వారు విశ్వాసము కలిగియుండక పోయిరి.

వారి జాతీయ గృహముగా ఇశ్రాయేలీయులకు కనాను భూభాగమును ఇచ్చుటకు దేవుడు తన వాగ్దానము పట్ల విశ్వాసపాత్రుడై యున్నాడు. అబ్రాహాము, ఇస్సాకు, యాకోబులకు ఆయన వాగ్దానము చేసియుండుటను బట్టి, మోషే బానిసత్వమునుండి వారిని బయటకు తీసికొనివచ్చినాడు. వారి పితరులతో చేసిన నిబంధనను నేరవేర్చుటకు ముందు, నీతి న్యాయములు కోల్పోయిన ఇశ్రాయేలీయుల పట్ల ఆయన ఓర్పు, సహనమును కలిగియున్నాడు (ద్వితి. 9:4-6). అబ్రాహాము శారాలనుండి వచ్చిన జనసముహాములలో దేవుని ప్రజలను గుర్తించుటకు ''వాగ్దాన పిల్లలు'' అను మాట వాస్తవమైనది: అది ఎప్పటికి భౌతిక ఇశ్రాయేలు కాదు (యోహాను 8:33-41).

మన ఆత్మ దేవుని యొద్దనుండి వచ్చినదని మనము అర్థము చేసికొనియున్నాము (ప్రసంగి 12:7). ఈ ఆత్మ ప్రస్తుత ''మనము.'' మనము నివసిస్తున్న పరిసరములపై ఆధారపడి మన ''ఆత్మలు'' మన ప్రస్తుత వ్యక్తిత్వము, ప్రవర్తనలోనికి అభివృద్ధి చెందుతాయి. ప్రజల అంతరంగ పురుషుడు ఆత్మసంబంధి; కాబట్టి దేవుని నిత్య ఆసక్తి భౌతిక ఇశ్రాయేలుపై కాదు. ప్రజలందరివలె ఇశ్రాయేలీయులు కూడ చని పోతారు. విగ్రహారాధికుల నుండి ఇశ్రాయేలు యొక్క భౌతిక సంబంధమైన విభజన కొరకు కనాను ప్రాంతము దాని పని నేరవేర్చినది. అది కొంతకాలము ఇశ్రాయేలీయుల భౌతిక అవసరతలను కూడ తీర్చినది. నేటి ఆత్మీయ ఇశ్రాయేలును సంతృప్తి పరచుట కొరకు, భౌతిక ఇశ్రాయేలుకు దేవుడిచ్చిన భూభాగమునకు యిప్పుడు విలువలేదు. అబ్రాహాముతో వారికున్న భౌతిక గుర్తింపును, దేవుని పిల్లల గుర్తింపుగా చెప్పుకొనుటను గూర్చి బాప్తిస్మమిచ్చు యోహాను పరిసయ్యులు, సద్దూకయ్యు లను హెచ్చరించినాడు. ''దేవుడు ఈ రాళ్ళవలన అబ్రాహామునకు పిల్లలను పుట్టింపగలడని నీతో చెప్పుచున్నాను'' మత్తయి 3:9.

ఆ విధముగా, దేవుని మనస్సులో అబ్రాహాము సంతానములో విశ్వాసముగల శేషము మాత్రమే ఆయన ఆత్మీయ పిల్లలుగా గుర్తింపు కలిగియున్నారు (రోమా 11:5, 6). ఈ గంటలో ఇది సత్యమైయున్నది. ఈ సత్యమును పూర్తిగా అర్థము చేసికొనుటకు దయచేసి, శారా, హాగరును గూర్చి గలతీయ సంఘములకు పౌలు వ్రాసిన దృష్టాంత మును చదువుము. గలతీ. 4:21-31 చూడుము. అబ్రాహాము నుండి యేసు తిరిగి వచ్చువరకు ''సూర్యుని క్రింద'' నివసించిన దేవుని ప్రజలను గుర్తించుట కొరకు అవసర మైన సూత్రము క్రింది లేఖనములో ఏర్పాటు చేయబడినది.

> *అయితే దేవుని మాట తప్పిపోయినట్టుకాదు; ఇశ్రాయేలు సంబంధులందరును ఇశ్రా యేలీయులు కారు. అబ్రాహాము సంతానమైనంత మాత్రము చేత అందరును పిల్లలు కారుగాని ఇస్సాకు వల్లనయినది నీ సంతానము అనబడును, అనగా శరీర సంబంధులైన పిల్లలు దేవుని పిల్లలు కారు గాని వాగ్దాన సంబంధులైన పిల్లలు సంతానమని ఎంచ బడుదురు.* రోమా *9:6-8*

ఈ పాఠము యొక్క తదుపరి భాగము యొక్క ఉద్దేశము, యూదులు అన్యుల నుండి క్రైస్తవులైన వారు ''వాగ్దాన నిబంధనలో'' ఎలా చేరియున్నారో అర్థము చేసికొనుట. యేసు తన స్వరక్తముతో తన తండ్రి కొరకు కొన్న సంఘము ''ఆత్మీయ ఇశ్రాయేలు'' గా గుర్తింపబడినది. విశ్వాసులైన ఇశ్రాయేలీయులు వాగ్దాన పిల్లలు, అలాగే క్రైస్తవులు వాగ్దాన పిల్లలు. అపొ. కార్య. 20:28; రోమా 11:26; ఫిలిప్పీ. 3:2-4, 20, 21; 1 థెస్స. 2:13, 14 చూడండి. ఇది క్రీస్తు రక్తమునందలి నూతన నిబంధన (మత్తయి 26:28). అబ్రాహామునకు దేవుని వాగ్దానము, ''భూమి యందు సమస్త వంశములు నీయందు ఆశీర్వదింపబడును.'' ఆది. 12:3. అయితే, పరీక్షింపబడినప్పుడు విశ్వాసుల ప్రవర్తన ద్వారా ''సంపూర్ణము చేయబడిన'' స్వచ్ఛమైన విశ్వాసముతో దేవుని వాగ్దానములు అంగీకరించబడవలెను (యాకోబు 2:22; 1 పేతురు 1:6-9). యూదులు, అన్యుల మధ్య దేవుడు సృష్టించిన మధ్యగోడ శాశ్వతమైన గోడ ఎలా కాదో రోమాలోని పరిశు ద్ధులకు పౌలు వివరించినాడు:

> *మరియు మహిమ పొందుటకు ఆయన ముందుగా సిద్ధపరిచిన కరుణా పాత్ర ఘటముల యెడల, అనగా యూదులలోనుండి మాత్రము కాక, అన్యజనులలో నుండియు ఆయన పిలిచిన మన యెడల, తన మహిమైశ్వర్యము కనుపరచవలెనని యున్ననేమి? ఆ ప్రకారము-నా ప్రజలు కాని వారికి నా ప్రజలనియు, ప్రియురాలు కానిదానికి ప్రియురాలనియు, పేరుపెట్టుదును. మరియు*

*జరుగున దేమనగా, మీరు నా ప్రజలు కారని ఏ చోటను చెప్పబడెనో, ఆ చోటనే జీవముగల దేవుని కుమారులని వారికి పేరుపెట్టబడును అని హోషేయలో ఆయన చెప్పుచున్నాడు.*

*రోమా 9:23-26*

మనమిప్పుడు జవాబివ్వవలసిన ప్రశ్న ఇది: "దేవుని వాగ్దాన ప్రకారము అన్యులు, భౌతిక ఇశ్రాయేలయిన అబ్రాహాము సంతానము వారసులు ఎలా అయినారు?" ఇది యేసు క్రైస్తవుల రాజు అధిపతిగా తండ్రి కుడి పార్శ్వమునకు వెళ్లిన తరువాత యాజకత్వము మరియు ధర్మశాస్త్ర మార్పు కొరకు పిలువబడినది (అపొ. కార్య. 5:31; హెబ్రీ. 7:11). యేసు రక్తము ద్వారా క్రొత్త నిబంధన యిచ్చుటకు దేవుడు సిద్ధముగా ఉన్నాడు (మత్తయి 26:28). ఈ నిబంధన కూడ విశ్వాసుల మనస్సాక్షుల నుండి అపరాధమును తీసివేయుటకు పాపపరిహారార్థబలిని కోరుతుంది (హెబ్రీ. 10:1-4). క్రైస్తవులు దోషారోపణలేని జీవితాలు జీవిస్తారు.  అప్పుడు పరిశుద్ధాత్ముడు క్రైస్తవులతో ఈ గంటలో నివసిస్తాడు (అపొ. కార్య. 5:32). దీనిని గూర్చి తరువాత చదువుదాము. అయితే యిప్పుడు ఇది చెప్పనివ్వండి: "అందరి యెడల కరుణజూప వలెనని, దేవుడు అందరిని అవిధేయత స్థితిలో మూసివేసి బంధించియున్నాడు" రోమా 11:32. అన్యులకు ఇది "విశ్వాస ద్వారమును" తెరచినది (అపొ. కార్య. 11:18; 14:27). అలాగే అది యేసును తిరస్కరించిన యూదులకు కూడ "విశ్వాస ద్వార మును" తెరచి ఉంచినది (రోమా 10:11-13). అది ఈ విధముగా జరిగినది:

*యేసుక్రీస్తునందు మీరందరు విశ్వాసము వలన దేవుని కుమారులైయున్నారు. క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించికొని యున్నారు. ఇందులో యూదుడని, గ్రీసు దేశస్థుడని లేదు, దాసుడని స్వతంత్రుడని లేదు, పురుషుడని స్త్రీ అని లేదు; యేసుక్రీస్తునందు మీరందరును యేకముగా ఉన్నారు. మీరు క్రీస్తు సంబంధులైతే ఆ పక్షమందు అబ్రాహాము యొక్క సంతానమైయుండి వాగ్దాన ప్రకారము వారసులైయున్నారు.* *గలతీ. 3:26-29*

"ఇట్లు సంధిచేయుచు, ఈ ఇద్దరిని తనయందు ఒక్క నూతన పురుషునిగా సృష్టించి, తన సిలువవలన ఆ ద్వేషమును సంహరించి, దాని ద్వారా వీరిద్దరిని ఏక శరీరముగా చేసి, దేవునితో సమాధానపరచవలెనని యీలాగు చేసెను గనుక ఆయనయే మనకు సమాధానకారకుడైయున్నాడు" ఎఫెసీ. 2:15, 16 అని దేవుడు వాగ్దానము చేసినాడు. అన్ని వంశములను దేవుడు ఎలా దీవిస్తాడనునది శతాబ్దాల తరబడి గొప్ప మర్మముగా ఉండిపోయినది; అయితే పౌలు తనకు జవాబివ్వబడినది చెప్పుకొన్నాడు (ఎఫెసీ. 3:2). అది ఇదే!

*ఈ మర్మమేదనగా-అన్యజనులు, సువార్త వలన క్రీస్తుయేసునందు, యూదులతో పాటు సమానవారసులును, ఒక శరీరమందలి సాటి అవయవములును, వాగ్దానములో పాలివారునై యున్నారనునదియే* *ఎఫెసీ. 3:6*

ఆ విధముగా నేడు దేవుని ప్రజలు ఇంకా "వాగ్దానపిల్లలే" మన నూతనజన్మ చివరి క్రమములో క్రీస్తును ధరించుకొనిన తరువాత అనగా అప్పటి నుండి అబ్రాహాము పిల్లలు అదే సమయములో తిరిగి జన్మించిన క్రైస్తవుడు క్రీస్తును ధరించుకొనుట ద్వారా దేవుని పిల్లలు అవుతాము. నజరేయుడైన యేసు దేవుని కుమారుడవుట వలన మరియు ఆయన నరావతార స్వభావములో మరియ ద్వారా అబ్రాహాము సంతానము కూడ అవుట వలన ఇది సంభవించినది. క్రైస్తవులు "క్రీస్తునందు" ఆత్మ సంబంధమైన దీవెనలన్నింటితో కనికరించబడినారు. దేవుడు అబ్రాహాముతో చేసిన నిబంధనయందు ఇది మన స్వాస్థ్యము. తీర్పు దినమున మన భవిష్యత్ స్వాస్థ్యమునందు మనము "వాగ్దాన పిల్లలము"గా నిలిచియుంటాము (1 పేతురు. 1:3-5). తరువాత పాఠములలో దీనిని పరిశీలించుదము.